# వాటికా బిజినెస్ సెంటర్ ప్రారంభం



**జ్యోతి ప్రజ్వలన చేస్తున్న వాటికా గ్రూప్ హాస్పిటాలిటీ ప్రెసిడెంట్ వినీత్ తయాంగ్**

<u>మాదాపూర్ :</u>

వాటికా బిజినెస్ సెంటర్ మెరుగైన సేవలను అందించేందుకు శాయశక్తులా కృషి చేస్తుందని హైదరాబాద్ వాటికాగ్రూప్ హాస్పిటాలిటీ ప్రెసిడెంట్ వినీత్ తయాంగ్ పేర్కొన్నారు. మాదాపూర్‌లో గురువారం వాటికా బిజినెస్ సెంటర్‌ను కంపెనీ ప్రెసిడెంట్ వినీత్ తయాంగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ రెండో వాటికా బిజినెస్ సెంటర్‌ను హైదరాబాద్‌లో ప్రారంభించినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇప్పటికే రాల్ఫ్ లారెన్, జాన్సన్ అండ్ జాన్సన్, బోస్టన్ సైంటిఫిక్, హెచ్‌బీవో, ద హిందూ, రెనాల్ట్, ఎడిఫెక్స్ లాంటి కంపెనీలకు తమ సేవలను అందజేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కంపెనీ సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.